ఎస్ఎల్‌బీసీ టీబీఎం బేరింగ్ ఎక్కడ?

- నిరుడు అమెరికా వెళ్లిన కోమటిరెడ్డి
- అక్టోబర్‌లో పనులు చేస్తామని ప్రగల్భాలు
- చెన్నై షిప్‌యార్డ్‌లోనే బేరింగ్..!
- కస్టమ్స్ సుంకం చెల్లించే డబ్బు లేదని తేల్చిచెబుతున్న ఏజెన్సీలు
- మరిన్ని విడిభాగాలు కావాలని మెలిక

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీరు 'దోని సప్పుడే కానీ దొయ్య పారింది లేదు' అన్న సామెతను మరిపిస్తున్నది. ఇటీవల సంభవించిన ప్రమాదంతో ఇన్‌లెట్ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ముందుకుసాగే పరిస్థితి లేకుండా పోయింది. అవుట్ లెట్ టన్నెల్ పనులు కూడా ఇప్పట్లో ప్రారంభమయ్యే అవకాశాలు దరిదాపుల్లో కనిపించడం లేదు. విదేశాల నుంచి టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషీన్) ప్రధాన బేరింగ్ (సొరంగాన్ని తొలిచే విడి యంత్ర భాగం) రాకపోవడమే ఇందుకు ప్రధానం కారణం. ఆ టీబీఎం బేరింగ్ ఎక్కడ ఉన్నది? ఎందాక వచ్చింది? ఏమిటీ కథ? అన్న విషయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే యంత్ర పరికరాలను తెప్పించి సొరంగం పనులను చేస్తామంటూ హడావుడి చేసింది. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏకంగా అమెరికాకు వెళ్లి టన్నెల్ తవ్వకం పనుల్లో జేపీ అసోసియేట్స్‌తో భాగస్వామ్య సంస్థ అయిన రాబిన్‌సన్ కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. టీబీఎం ప్రధాన బేరింగ్, రింగ్ గేర్, అడాప్టర్ తదితర విడిభాగాలు వస్తున్నాయని, 2024 అక్టోబర్ నాటికే పనులను ప్రారంభిస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటనలు గుప్పించారు. ఆ గడువు దాటి ఇప్పటికి 6 నెలలు దాటినా ఇప్పటికీ విడిభాగాలు రాలేదు, పనులు ప్రారంభమూ కాలేదు. టీబీఎం బేరింగ్, విడిభాగాలతోపాటు పనుల పునఃప్రారంభానికి ప్రభుత్వం నిధులను చెల్లించింది. కానీ ఆ నిధులను జేపీ అసోసియేట్స్ పూర్తిస్థాయిలో రాబిన్‌సన్ కంపెనీకి చెల్లించకపోవడంతో ఆ కంపెనీ టీబీఎం విడిభాగాలను పంపేందుకు మొండికేసింది. తుదకు కొంత మొత్తం నిధులను చెల్లించడంతో ప్రధాన బేరింగ్‌ను మాత్రమే పంపినట్టు తెలుస్తున్నది.

చెన్నైలో షిప్‌యార్డులో మూలుగుతున్న బేరింగ్!

ఇటీవల ఆ టీబీఎం బేరింగ్ కార్గో షిప్ ద్వారా అమెరికా నుంచి చెన్నై షిప్‌యార్డ్‌కు చేరుకున్నట్టు సమాచారం. కస్టమ్స్ సుంకాన్ని చెల్లించి ఆ బేరింగ్‌ను స్వాధీనం చేసుకోవాలి ఉన్నది. అయితే జేపీ అసోసియేట్స్ ఇంకా ఆ సుంకాన్ని చెల్లించకపోవడంతో బేరింగ్ చెన్నై షిప్‌యార్డ్‌లోనే మూలుగుతున్నది. అదే మంటే సుంకం చెల్లించేందుకు డబ్బులేవని, ప్రభుత్వం నిధులు విడుదల చేస్తేనే ఆ బేరింగ్‌ను విడిపించగలమని జేపీ అసోసియేట్స్ చెప్తున్నట్టు అధికారులు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం టీబీఎం మెయిన్ బేరింగ్ మాత్రమే వచ్చిందని, ఇంకా రింగ్ గేర్, అడాప్టర్ కూడా రావాల్సి ఉన్నదని, అవి వస్తేనే పనులు ముందుకు సాగుతాయని తెలిపారు. దీంతో అవుట్ లెట్ పనులు ఇప్పట్లో ప్రారంభం కావని స్పష్టమవుతున్నది. గత అక్టోబర్ నాటికే అవుట్ లెట్ పనులను ప్రారంభిస్తామని ప్రభుత్వ పెద్దలు బీరాలు పలికినా ఇప్పటికీ పరికరాలే రాని దుస్థితి నెలకొన్నది.

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు ఇలా..

శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలను తరలించేందుకు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్టును రూపొందించారు. దీనిలో భాగంగా శ్రీశైలం రిజర్వాయర్ నుంచి దిండి రిజర్వాయర్ వరకు మొత్తంగా 43.50 కి.మీ. సొరంగాన్ని తవ్వాల్సి ఉన్నది. ఈ పనులను జేపీ అసోసియేట్స్ ఏజెన్సీ దక్కించుకున్నది. టన్నెల్ తవ్వకానికి అమెరికాకు చెందిన రాబిన్‌సన్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నది. ఆ తర్వాత ఏకకాలంలో రెండువైపుల నుంచి ఇన్‌లెట్ పనులు అచ్చంపేట మండలం దోమలపెంట వద్ద శ్రీశైలం రిజర్వాయర్ గట్టు నుంచి, అవుట్‌లెట్ మహబూబ్‌నగర్ జిల్లా మన్యవారిపల్లె నుంచి సొరంగం పనులు చేపట్టారు. ఇన్‌లెట్ వైపు నుంచి 13.93 కి.మీ. సొరంగం తవ్వాక ప్రమాదం సంభవించడంతో పనులు నిలిచిపోయాయి. అవుట్‌లెట్ వైపు నుంచి దాదాపు 22 కి.మీ. సొరంగం తవ్వారు. దీంతో ఇప్పటివరకు రెండువైపుల నుంచి కలిపి 34.372 కి.మీ. సొరంగం పనులు పూర్తయ్యాయి. ఇంకా 9.560 కి.మీ. మేర సొరంగాన్ని తవ్వాల్సి ఉన్నది. ప్రస్తుతం అవుట్‌లెట్ వైపు నుంచైనా పనులు ముందుకు సాగుతాయని భావిస్తే బేరింగ్ లేక పరిస్థితి కనబడటమే లేదు.

తరచూ బేరింగ్ వైఫల్యం..

అవుట్‌లెట్ టన్నెల్‌లో హార్డ్‌రాక్ కాకుండా క్వార్ట్జ్ రాక్ ఉండటం, ఇతర సాంకేతిక సమస్యలతో టీబీఎం బేరింగ్ తరచూ విఫలమవుతున్నది. టీబీఎం అమెరికాకు చెందిన రాబిన్‌సన్ కంపెనీది. ఆ యంత్ర పరికరాలు, విడిభాగాలతోపాటు నిపుణులు కూడా అక్కడి నుంచే రావాల్సి ఉన్నది. అవుట్‌లెట్ టన్నెల్‌లో టీబీఎం ప్రధాన బేరింగ్ 2018లో రెండోసారి విఫలమైంది. ఆ తర్వాత అమెరికా నుంచి ఆ బేరింగ్ తీసుకొచ్చి రీప్లేస్ చేయడంతో 2021న టీబీఎం పునఃప్రారంభమైంది. కానీ, అదే ఏడాది నవంబర్‌లో మెయిన్ బేరింగ్ మళ్లీ మరమ్మతుకు గురవడంతో పనులు పూర్తిగా నిలిపేశారు. ఆ బేరింగ్ పునరుద్ధరణకు దాదాపు 6 నెలలు పట్టడంతో 2022 జూన్‌లో పనులను పునఃప్రారంభించారు. నాటి నుంచి 2023 జనవరి వరకు పనులు కొనసాగడంతో దాదాపు 1.428 కి.మీ. పొడవున సొరంగం పూర్తయింది. ఆ తర్వాత టీబీఎం మెయిన్ బేరింగ్ మూడోసారి విఫలమైంది. ఆ సొరంగం పనులను చేపట్టిన జేపీ అసోసియేట్స్ అమెరికాలోని రాబిన్‌సన్ కంపెనీకి డబ్బును చెల్లించకపోవడంతో యంత్ర పరికరాలు రాలేదు. దాంతో నాటి నుంచి పనులు నిలిచిపోయాయి.

ముమ్మరంగా వెంటిలేషన్ పనులు

ఎస్ఎల్‌బీసీ సొరంగం నుంచి డీవాటరింగ్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 5 : నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట ఎల్ఎల్‌బీసీ సొరంగంలో వెంటిలేషన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శనివారం రెస్క్యూ బృందాలు వెంటిలేషన్ పనులు చేపట్టారు. ప్రమాదస్థలం నుంచి సొరంగం లోపలికి 100 మీటర్ల పొడవుl కన్వేయర్ బెల్ట్‌ను పునరుద్ధరించారు. టన్నెల్‌లోని స్టీల్ తొలగింపుతోపాటు మట్టి తవ్వకాలు చేపట్టి కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నారు. ఘటన జరిగి 40 రోజులు దాటినా ఆరుగురి ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్ రెస్క్యూ బృందాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆర్మీ అధికారులు వికాస్‌సింగ్, విజయ్‌కుమార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజినీర్ సంజయ్‌కుమార్‌సింగ్, సింగరేణి రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

గుమ్మడి నర్సయ్యకు పురస్కారం

గుమ్మడి నర్సయ్యకు పురస్కారాన్ని అందజేసి సన్మానిస్తున్న సీఎన్ఆర్ విద్యాసంస్థల యాజమాన్యం తదితరులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 5 : కమ్యూనిస్టు యోధుడు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య.. చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సీఎన్ఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈ అవార్డును గుమ్మడికి ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, సీపీఐ, సీపీఎం నాయకులు ప్రదానం చేశారు. చింతలపల్లి భాస్కర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సభలో నర్సయ్యను సత్కరించి మెమెంటోపాటు రూ.25 వేల నగదు అందజేశారు.

ఆర్టీసీకి ఎలక్షన్ కమిషన్ అక్షింతలు!

- 'కోడ్' పేరుతో కార్మిక సంఘాలను ఇబ్బంది పెట్టడంపై యమ సీరియస్
- హైదరాబాద్‌లో కాకపోతే.. మరో జిల్లాలో చర్చలు పెట్టాలని హితవు
- చర్చలకు తప్పక హాజరుకావాల్సిందేనని యాజమాన్యానికి ఆదేశాలు
- ఏమైనా అభ్యంతరాలుంటే లేఖ రూపంలో ఇవ్వాలన్న ఈసీ

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ) : ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె నోటీసుపై తాత్సారం చేస్తూ.. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ చెప్పి తప్పించుకు తిరుగుతున్న ఆర్టీసీ యాజమాన్యంపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇచ్చిన సమ్మె నోటీసుకు గడువు దగ్గర పడుతుండటంతో.. ఒక్కసారి కూడా చర్చలకు రాకపోవడంపై మండిపడింది. ఆర్టీసీ సమ్మెకు సంబంధించి చర్చలు జరపాలని కార్మిక సంఘాలు ఇటు లేబర్ కమిషనర్‌ను, అటు ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరుతున్నాయి. ఈ క్రమంలో కార్మిక సంఘాలకు మద్దతుగా లేబర్ కమిషనర్ రెండుసార్లు ఆర్టీసీ యాజమాన్యాన్ని చర్చలకు ఆహ్వానించారు. ఆర్టీసీ యాజమాన్యం స్పందించలేదు. దీంతో మూడో దఫా చర్చలకు ఆహ్వానించమని కార్మికులు లేబర్ కమిషనర్ దగ్గరికి వెళ్లడంతో.. వారు ఎన్నికల కోడ్ ఉందని చెప్పారు. ఈ విషయంపై యాజమాన్యం లేబర్ కమిషనర్‌కు వివరణ ఇచ్చినట్టు తెలిసింది. సమ్మె తేదీ దగ్గర పడుతుండటంతో ఇరుపక్షాలు ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి తప్పించుకునే ప్రయత్నం చేస్తుండటంతో చేసేది లేక ఆర్టీసీ కార్మిక సంఘాలు ఎన్నికల కమిషన్‌ను కలిసి గోడును వినిపించాయి.

చర్చలు మరో జిల్లాలో పెట్టొచ్చు కదా?

ఎన్నికల కోడ్ పేరుతో కార్మిక సంఘాలను ఇబ్బంది పెట్టడంపై ఎన్నికల కమిషన్ సీరియస్ అయింది. హైదరాబాద్‌లోనే చర్చలు జరపాలనే రూల్ ఏమైనా ఉందా? అని ప్రశ్నించినట్టు తెలిసింది. హైదరాబాద్‌లో కాకపోతే మరో జిల్లాలో పెట్టొచ్చు కదా? అని ఆగ్రహం వ్యక్తంచేసింది. కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం ఇచ్చిన సమ్మె నోటీసుపై అటు లేబర్ కమిషనర్, ఇటు ఆర్టీసీ యాజమాన్యం కచ్చితంగా స్పందించాల్సిందేనని ఆదేశించినట్టు సమాచారం. అటు ఆర్టీసీకి గానీ, ఇటు లేబర్ కమిషనర్‌కు గానీ దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే.. సమ్మె గడువు ముగిసేలోపు లేఖల ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తంచేయాలని సూచించింది. ఎన్నికల కమిషన్ కూడా తమపై సుముఖత వ్యక్తం చేయడంపై ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం, ఆర్టీసీ, లేబర్ కమిషనర్.. ఎవరు స్పందించినా, స్పందించకపోయినా సమ్మె విషయంలో ఈ నెల 7న అన్ని ఆర్టీసీ సంఘాలు సమావేశమై సమ్మె తేదీని ప్రకటిస్తామని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు.

ఆదాయపు పన్నుశాఖ ఇన్‌స్పెక్టర్ ఆత్మహత్య

కవాడిగూడ, ఏప్రిల్ 5: కవాడిగూడలోని సీజీవో టవర్స్‌పై నుంచి దూకి ఓ అధికారిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదాయపు పన్నుశాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న విజయలక్ష్మి (52) కవాడిగూడలోని సీజీవో టవర్స్‌పై నుంచి దూకింది. దీంతో ఆమె తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. సీజీవో టవర్స్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీంతో కలిసి వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించి.. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి టీచర్ బలవన్మరణం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 5 : ప్రభుత్వ ఉపాధ్యాయుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగింది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, మృతుడి బంధువులు తెలిపిన ప్రకారం వివరాలు.. హనుమకొండ జిల్లా నడికుడ మండలం పులిగిల్లకి చెందిన వల్లాజి కిరణ్ (45) జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. శనివారం తెల్లవారుజామున కాజీపేట వైపు వెళ్లే గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి 15ఏండ్ల క్రితం వివాహం కాగా, ఆరు నెలలకే విడాకులయ్యాయి. మళ్లీ వివాహం కాకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి బంధువులు తెలిపారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు యువకుడి బలి

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 5: ఆన్‌లైన్ గేమ్స్‌లో డబ్బులు పోగొట్టుకున్న ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్‌లో చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. సుచిత్రలోని బీహెచ్ఈఎల్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న రాజ్వీర్‌సింగ్ ఠాకూర్ (25) ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అప్పులు చేసి ఆన్‌లైన్ గేమ్స్‌లో డబ్బులు పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించి.. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రెండు విడతల్లోనే డిగ్రీ అడ్మిషన్లు

- ఆ తర్వాత ప్రవేశాలకు నో చాన్స్.. కొత్త నిర్ణయంతో అడ్మిషన్లు తగ్గే అవకాశం
- మరీ బీటెక్, బీ ఫార్మసీలో సీట్లు రాని వారి పరిస్థితేంటన్న ప్రశ్నలు ఉత్పన్నం

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ) : 'సీట్లు ఎక్కువ.. చేరే వారు తక్కువ. ఏటా 50శాతంలోపే అడ్మిషన్లు. 50కిపైగా కాలేజీల్లో 'సున్నా అడ్మిషన్లు' వాస్తవ పరిస్థితులిలా ఉంటే డిగ్రీ ఫస్టియర్ అడ్మిషన్ల విషయంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి మరో వివాదాస్పద నిర్ణయం తీసుకున్నది. ఇది వరకు నాలుగైదు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించగా, ఇక నుంచి రెండు విడతలకే పరిమితం చేయాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ డిగ్రీలో ప్రవేశాలకు అవకాశం కల్పించొద్దని పేర్కొంది. శుక్రవారం జరిగిన వైస్‌చాన్స్‌లర్ల సమావేశంలో డిగ్రీ అకాడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేయగా, జూన్ 16 నుంచే ఫస్టియర్ క్లాసులు ప్రారంభించాలని నిర్ణయించారు. 2024-25లో ఫస్టియర్‌లో 4,57,704 సీట్లుండగా, 1,96,442 మంది విద్యార్థులు మాత్రమే ప్రవేశాలు పొందారు. 2.61లక్షల సీట్లు మిగిలాయి. చాలా కాలేజీల్లో 10-15 మంది మాత్రమే చేరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రైవేట్ కాలేజీలు అడ్మిషన్లు లేక కునారిల్లుతున్నాయి. నాలుగైదు విడతల్లో అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తేనే ఇలా ఉంటే.. మరీ రెండు విడతల్లోనే పూర్తిచేస్తే అడ్మిషన్లు మరింత తగ్గిపోయే ప్రమాదమున్నది. ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు జూలైలో విడుదలవుతాయి. ఎప్‌సెట్ కౌన్సెలింగ్ పూర్తికావాలంటే జూలై గడిచిపోతుంది. జేఈఈ కౌన్సెలింగ్ తర్వాత మరో విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. బీ ఫార్మసీ కౌన్సెలింగ్ ఆగస్టు, సెప్టెంబర్‌లో పూర్తవుతుంది. మరీ జూన్‌లోనే డిగ్రీ ఫస్టియర్ అడ్మిషన్లు పూర్తిచేస్తే బీటెక్, బీ ఫార్మసీ, లా కోర్సులు, ఐఐటీలు, ఎన్ఐటీలో సీట్లు రాని, సప్లిమెంటరీ విద్యార్థులు చదువులకు దూరం కావాల్సిందేనా..? అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి.

86 మంది 'దళ సభ్యులు' లొంగుబాటు

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ):' భద్రాద్రి, ములుగు జిల్లాల పోలీసులు చేపడుతున్న 'చేయూత'కు ఆకర్షితులైన 86 మంది దళ సభ్యులు.. మల్టీజోన్-1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఐజీపీ వివరాలను వెల్లడించారు. ఇప్పటి వరకు రెండు జిల్లాల్లో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న 224 మంది లొంగిపోయారని వివరించారు. సమావేశంలో భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు, ములుగు ఏఎస్పీ శివం, ట్రైనీ ఐపీఎస్ రుత్విక్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎల్పీజీ వినియోగదారుల బదిలీ విధానంపై స్టే

హైదరాబాద్, ఏప్రిల్ 5, (నమస్తే తెలంగాణ): వంట గ్యాస్ (ఎల్‌పీజీ) వినియోగదారుల బదిలీ, మార్కెట్ పునర్నిర్మాణం కోసం చమురు మార్కెటింగ్ కంపెనీలు తీసుకొచ్చిన కొత్త విధానం అమలును హైకోర్టు నిలిపివేసింది. ఆయిల్ కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పంద పత్రాలను సమర్పించాలని గ్యాస్ ఏజెన్సీలను ఆదేశించింది. ఏజెన్సీలు లేవనెత్తిన అభ్యంతరాలపై కౌంటర్లు దాఖలు చేయాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) తదితర కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.



మహాలక్ష్మి - కొత్తపేట్ 2.30,6.15,9.45
కుమార్ 70 ఎ/సి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.40AM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.00AM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.15PM
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 5.20PM
PVR గలేరియా - పంజాగుట్ట 2.15PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.10PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 2.25PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.25PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 8.05PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00PM
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి 7.00PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.40AM
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 4.50PM
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ 10.30AM
అంజలి - సికింద్రాబాద్ 2.00,6.00,9.00
సాయిరాం ఎ/సి - పోచంపల్లి 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.30PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 4.10PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 7.20PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.40PM
పివీ స్క్వేర్ - ఉప్పల్ 1.25PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.35PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,4.00PM
ఏషియన్‌రాధిక - కాప్రా 10.40AM
పివీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.30PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 4.15PM
టివోలి - సికింద్రాబాద్ 10.50,5.00PM
స్కైమాల్ - సనత్‌నగర్ 7.30PM
పివీమార్ట్ - ఆర్.సి.పురం 14.25PM
జెపి ఎ/సి - చందానగర్ 1.20PM
జెమిని ఎ/సి - వరంగల్
సాయిరాం ఎ/సి - ఖమ్మం
ఎవిడి ఎ/సి - మహబూబ్‌నగర్
ప్రియా కాంప్లెక్స్ - కామారెడ్డి
మమత ఎ/సి - కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - కరీంనగర్
గీతా ఎ/సి - నిజామాబాద్
మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
మయూరి ఎ/సి - మంచిర్యాల
సూర్యకళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి
బాలాజీ ఎ/సి - ములుగు
పివీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
రామకృష్ణ ఎ/సి - నకిరేకల్
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
కాకతీయ ఎ/సి - పరకాల
హలిహర ఎ/సి - జమ్మికుంట
తిరుమల ఎ/సి - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్
శాంతి 70 ఎ/సి - మధిర
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
రాంప్రతాప్ ఎ/సి - నాగిరెడ్డిపేట్
లక్ష్మీధియేటర్ ఎ/సి - మాల్
సాయిదత్త ఎ/సి - మెదక్
సత్యరాజ్ ఎ/సి - సంగారెడ్డి

ఏప్రిల్ 10న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - బిల్‌సుఖ్‌నగర్
SVC లక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC యాదగిరి - సంతోష్‌నగర్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
INOX టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీసరసింహా - మియాపూర్
AMB ఎఎంఆర్ - మౌలాలి
ఎంక్యూబ్ - అత్తాపూర్
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
పివీ స్క్వేర్ - ఉప్పల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
జిపిఆర్ - కూకట్‌పల్లి
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్‌రాధిక - కాప్రా
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
టివోలి - సికింద్రాబాద్
శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
SHAH షా కాంప్లెక్స్ - చింతల్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
పివీమార్ట్ - ఆర్.సి.పురం
జెపి ఎ/సి - చందానగర్
వెంకటరమణపద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
తారకరామ